# 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## మేషరాశి- 2013 సంవత్సరములో మాస ఫలితాలు

### మార్చి 21-ఏప్రిల్ 20 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి :–** కృత్రిమముగా, ప్రభుత్వ సంబంధమైన ఇబ్బందులు రావచ్చును. వాతావరణములో స్వల్ప మార్పుల వలన ఆరోగ్యము మీద, కొంతమేర ప్రభావము ఉంటుంది జాగ్రత్త వహించండి. " స్వంత విషయమై... అధిక ఖర్చులను చేస్తారన్న" విమర్శలకు–సంఘటనలే సమాధానమును చెబుతాయి. చిట్స్, చిల్లర బాకీలకు చెల్లించ వలసిన ధనమును అతి కష్టము మీదనే పూర్తి చేయగలరు. ఋణ ధనము కన్నా .... మనోభీతి ఇబ్బందికి కారణమౌతుంది. ప్రభుత్వ పరమైన రాయితీల, మినహాయింపులు, బిల్స్‌కు సంబంధించిన కన్సెషన్స్‌ను చట్టము నిబంధనములను క్షుణ్ణముగా పరిశీలించి, చిన్న ఆధారమును పట్టుకొని, సానుకూల ఫలితములను సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలలో ఒత్తిడి అధికమవుతుంది. అష్టముఖి రుద్రాక్ష ధరించండి. మంచి జరుగుతుంది.

**2013: ఫిబ్రవరి :–** రిజిస్ట్రేషన్స్, ఇన్సూరెన్స్, లైసెన్స్‌ల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. మొండికేసిన స్థిరాస్తి–రిజిస్ట్రేషన్ కాకుండానే స్వాధీనములోని వచ్చుట జరుగుతుంది. స్త్రీలకు సంబంధించిన వివాదములలో మీ పేరును లాగబడే అవకాశము ఉన్నది. మీకు లభించ వలసిన ప్రయోజనములకు ఓ మహిళ వలన ఆటంకములు ఏర్పడవచ్చును. ప్రతిష్టకు పోకుండా చర్చలతో సమస్యను పరిష్కరించుకుంటారు. మీ కుటుంబ సభ్యుల ప్రేమాభిమానములు మీ సమస్యను కదల్చి వేస్తాయి. ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి మీ విషయములో పని చేయదు. ఏది ఏమైనా వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట సర్వదా క్షేమము.

**2013 : మార్చి:–** ఆర్థిక పరమైన అంశాలు కొంతమేర ఆశాజనకంగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగాలలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి. అనవసరమైన పరిశీలనలు ఉండుట చేత ప్రశాంతత తగ్గుతుంది. మీకు న్యాయం చేయవలసిన వాళ్ళుసంపూర్ణంగా న్యాయం చేయరు. కోర్టు సంబంధిత భూవివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కార దశకు చేరుకుంటాయి. కళా, సాంస్కృతిక, ఉద్యోగరంగాలలోని వారికి పోటీ ఎదురవుతుంది. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. కళాత్మక వస్తువులకు అధికధన వ్యయం చేసి కొనుగోలు చేస్తారు. విద్యార్థినీ, విద్యార్థులు నూతన కోర్సులకు అప్లికేషన్స్ పెట్టినప్పుడు సాంకేత లోపాలు రాకుండా జాగ్రత్త వహించండి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి దేవి పూజ చేయండి. మంచి జరుగుతుంది. గ్రహణ సంబంధిత జాగ్రత్తలు తీసుకోండి.

**2013 : ఏప్రిల్ :–** ఆర్థిక, కుటుంబ విషయముల పురోగతికి చేయు యత్నములు ఫలిస్తాయి. అదనపు అదాయము లభించే మార్గములు అనుకూలమౌతాయి. మీకు దక్కిన అధికార పత్రము ద్వారా పరోక్షముగా లాభపడతారు. ఐతే ప్రత్యక్షముగా మీరు కార్యరంగములో ఉండే వీలు కలుగకపోవచ్చును. అన్ని విధములుగాయోచన చేసి, ప్రయోజనముల పాళ్ళు కొంత తగ్గినా... దుష్ప్రచారములేని, ధనాదాయముల వైపుకే మీరు మొగ్గును చూపుతారు. వాహన సంబంధిత విషయములలో ఆటంకము, అధిక ఖర్చులు, గృహావసరముల ఖర్చులు మితి మీరవచ్చును. ఖర్చులను అదుపు చేసే మీ చర్యలు ఎటువంటి ఫలితములను ఇవ్వలేక పోవుట జరుగుతుంది. పొదుపులను గురించిన ఆలోచన ' ఆలోచన' గానే ఉంటుంది. విదేశీ సంబంధిత అవకాశములు మీ రక్తసంబంధీకులకు, మీ కుటుంబ సభ్యులకు వస్తాయి. ఇది ప్రతిష్టను పెంచగలుగుతుంది. " కృషి–వ్యర్థము కాదు" అన్న సంగతి.... కొన్ని సంఘటనల ద్వారా రుజువౌతుంది. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట మంచిది.

**2013 : మే:–** వృత్తి, వ్యాపారములు రాజకీయ పరమైన వ్యవహారములు అనుకూలిస్తాయి. ఆత్మీయుల వలన మానసికంగా కొంత అశాంతి ఉంటుంది. మీ స్థానమును ఆశించిన వారు భంగ పడుట ఆశ్చర్యమును కలిగించదు. ఎందరు ఏమి చేసినా " దైవానుగ్రహము ఉంటే చెడు కూడా మంచిగా మారుతుంద" ని రుజువౌతుంది. స్థిరాస్తుల విషయములు, వృత్తి,వ్యాపారములు కొంత నిర్లక్ష్యమునకు గురౌతాయి. సంఘములో... పరపతి పెరుగుటతో పాటుగా శత్రువులు కూడా అధికమౌతారు. ఆరోగ్య విషయము మీద, కుటుంబ పురోభివృద్ధి మీద దృష్టి సారిస్తారు. ఋణములు, బిల్స్ బకాయిలు మొదలగు వాటి చెల్లింపు విషయములో ఒత్తిడి రావచ్చును. ఐతే చెప్పుకోదగిన స్థాయిలో, అది ఇబ్బంది పెట్టదు. తాత్కాలికముగా ఋణము మరొక ఋణముతోటి పరిష్కారమౌతుంది. అష్టమూలికా తైలముతో, నిత్య దీపారాధనమును చేయుట సర్వోత్తమము. మహాలక్ష్మీ దేవికి ఆరావళి కుంకుమతో అర్చన చేయండి మంచి జరుగుతుంది.

www.mulugu.com

**2013 : జూన్: –** రాజకీయ, వ్యవహారములలో, శుభకార్యములలో మధ్యవర్తితమును వహించుట వలన... పేరు ప్రఖ్యాతులను ఆశిస్తారు. అందుకు విరుద్ధముగా వైఫల్యములకూ, ఇతరుల చేతకాని తనమునకూ, వారి అసమర్థతకూ మీరు పరోక్షముగా... ఆ బాధ్యతలను వహించ వలసి రావచ్చును. కాకతాళీయముగా మీరు పరిచయమును చేసిన వ్యక్తులు మీ పలుకుబడిని, పేరును అడ్డము పెట్టుకొని, అడ్డదారిలో ధనం సంపాదన చేసే అవకాశము ఉన్నది. ఈ విషయము.. ఆలస్యముగానే మీ దృష్టికి వస్తుంది.మీ నిజాయితీని నిరూపించుకోవలసిన పరిస్థితి వచ్చుట ఇబ్బంది కరమౌతుంది. అతి కష్టము మీద ఈ సమస్య నుండి బయటపడతారు. మీ ప్రత్యర్థులు, దీనిని సదవకాశముగా తీసుకునే వీలున్నది. జాగ్రత్త వహించండి. గృహ సంబంధిత ఖర్చులు రిపేర్ ఖర్చులు అధికమౌతాయి.చట్టపరముగా ప్రభుత్వ పరముగా, ఇబ్బందులు రాకుండా చూసుకోండి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూరం వేయడం వలన కొన్ని ప్రతికూల పరిస్థితుల నుండి తప్పించుకో గలుగుతారు.

**2013 : జూలై: –** స్థిరాస్తి వ్యవహారములు, కోర్టు వివాదములు, అన్యాక్రాంతమైన భూములు, పొలముల మీది కౌళ్ళు, గృహోపకరమైన పరికరములు, ఇవ్వవలసిన ఋణములు, మొదలైన విషయములన్నీ మీకు అనుకూలముగా మలుపు తిరుగుతాయి. కొన్నింటిని మీరే తెగ తెంపులు జేస్తారు. “ సంతతి విషయమై... చింతించ వలసిన అవసరము లేదని గ్రహించి, ఊపిరిని పీల్చుకుంటారు. ఆరోగ్యము అన్ని విధములుగా సహకరించక పోవుట, ఎలర్జీ, అజీర్తి వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తముగా ఉండుట,చెప్పదగినవి కార్యాలయములో, సంస్థలో ప్రతి విషయమునకు విమర్శకుల వలన, చాడీలు, చెప్పే వారి వలన, పిటిషన్స్‌ను పెట్టే వారి వలన ఆటంకములు, వాగ్వివాదములు సంభవించ వచ్చును. మొండి వైఖరితో ఎవరినీ లెక్కజేయక మీ పనిని సక్రమముగా నిర్వహించడం వలన ఉద్యోగంలో స్థాన చలనం సంభవం. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన

**2013 : ఆగస్టు : –** అత్యంత కఠినమైన ప్రతిష్ఠాత్మకమైన వ్యవహారాలను మధ్య వర్తులకు అప్పగిస్తారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు అవసరం. బలవంతులైన వారు నిష్కారణంగా మీ వ్యతిరేకత పెంచుకునే అవకాశం వుంది. దూర ప్రాంత బంధువర్గం సహాయం అందుతుంది. ప్రత్యర్థి వర్గం మాట నెగ్గకపోవటం మీ పాలిట వరమవుతుంది. ఆకస్మిక ప్రాధాన్యత ఏర్పడుతుంది. అనుకోని ప్రయాణాలు తప్పవు. వృత్తి, ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు మీపై పడతాయి. కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.విద్యార్థినీ, విద్యార్థులకు అనుకూలమైన కాలం. కోర్టుసంబంధిత భూసంబంధిత, స్థిరాస్తికి సంబంధించిన విషయాలు కలిసి వస్తాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. నిత్యం ఆరావళీ కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి మంచి జరుగుతుంది.

**2013 :సెప్టెంబరు: –** వృత్తి సంబంధమైన వ్యవహారాలలో ఒత్తిడి అధికం అవడం వల్ల శరీరం అలసటకు గురౌతుంది. దూర ప్రాంతాలలోనున్న బంధువుల నుండి శుభవార్తలు వింటారు. గత అనుభవం ద్వారా కొన్ని సమస్యల నుండి తప్పించుకో గలగుతారు. స్థిరాస్తుల మరమ్మత్తులు అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. కుటుంబ సభ్యుల అభివృద్ధికై మీరు ఎక్కువ శ్రమ చేయవలసి వస్తుంది. మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తుల నుండి దూరంగా వుండడం మంచిది. ఆర్థిక పరమైన సమస్యలు పెద్దల సహకారం వల్ల సానుకూల పడతాయి. ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధను తీసుకోవటం మంచిది. అలంకార వస్తు, సామాగ్రి కొనుగోలు చేస్తారు. జీవిత భాగస్వామి అభిప్రాయాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వవలసిన స్థితి వస్తుంది. గ్రహణ సంబంధిత జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. గ్రహణ సమయంలో ఇష్టదేవతా ప్రార్థన చేయండి. మాసమంతా సర్వ రక్షా చూర్ణంతో స్నానం చేయండి. ఇది చెప్పదగిన సూచన.

**2013 : అక్టోబరు : –** ఆర్థికంగా కొంత మేరకు ఆశాజనకంగా వుంటుంది. ఋణాలు తీరుస్తారు. అయిననూ క్రొత్త ఋణాలకై ప్రయత్నాలు చేస్తారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా పలుమార్లు తప్పుకునే కొంతమంది వ్యక్తుల వలన మీకు నిరుత్సాహం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో వ్యాపారంలో పలు మార్పులు చేసి లాభ పడతారు. చాలా కాలం పరిష్కారం కాని సమస్యలు కొంత మేర మీకు అనుకూలమౌతాయి. కళాసాహిత్య రంగాల్లో ఉన్న వారికి ప్రభుత్వం నుండి కొన్ని అవార్డులు లభిస్తాయి. పెట్టుబడులు మదుపులు మొ॥ అనుకూలిస్తాయి. సంతాన విద్యా విషయంలో మీకు కొంత ఆందోళన తప్పదు. విదేశీ సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. పాస్ పోర్టు వీసాలకు సంబంధించిన విషయాలలో సాంకేతిక లోపాలు రాకుండా జాగ్రత్త వహించండి. నిత్యం సరస్వతి తిలకం ధరించడం శ్రేయోదాయకం.

**2013 : నవంబరు: –** ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. రావాల్సిన ధనం మీ చేతికి అందుతుంది. స్వజనుల ఆరోగ్య విషయమై స్వల్ప జాగ్రత్తలు ఖర్చులు సూచిస్తున్నాయి. నూతన వ్యక్తులతో, పెద్దలతో, పరిచయాలు ఏర్పడతాయి. తద్వారా మీరు కొంతమేర లాభ పడతారు. దూర ప్రాంత ప్రయాణాలు కలిసి వస్తాయి. కళా, సాహిత్య, క్రీడా రంగానికి సంబంధించిన విషయాలు కలిసి వస్తాయి. విందులు, వినోదాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో మీపై అధికారుల వత్తిడి అధికం అవుతుంది. ఆత్మీయులతో కలిసి పుణ్య క్షేత్రాలను సందర్శిస్తారు. కుటుంబంలో చిన్న చిన్న తగాదాల వల్ల మనస్తాపానికి గురౌతారు. కుటుంబంలో సఖ్యత కోసం ఎక్కువ

www.mulugu.com

శ్రమించ వలసి వస్తుంది. మీ పై చెడుగా ప్రచారం చేసే వ్యక్తుల నుండి దూరంగా వుండటం మంచిది. విదేశీ సంబందిత విషయాలు అనుకూలిస్తాయి. వాహన సౌఖ్యం కోసం శరీర సౌఖ్యం కోసం ఎక్కువగా ధనం ఖర్చు చేస్తారు. నిరుద్యోగులకు కొంత ఆశాజనకమైన రోజులు నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానంచేయండి  నాగసింధూరం ధరించండి నవగ్రహ దోషాల నుండి కొంత ఉపశమనం కలుగుతుంది.

**2013 : డిశంబర్ :–** ఆర్థిక పరిస్థితి కొంత అనుకూలంగా వుంటుంది. మీరు చేసే కార్యకలాపాలలో బంధువుల మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. రాజకీయంగా గానీ, వృత్తి ఉద్యోగాలలోగానీ, ఉన్నత స్థితి సాదించడానికి అధిక శ్రమ చేయవలసి వస్తుంది. గృహ సంబంధమైన సమస్యలు ఎడతెరిపి లేని మీ ఆలోచనల వలన మానసిక వత్తిడి అధికం అవుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూల పడతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సంతాన విషయంలో తగు జాగ్రత్తలు అవసరం ఉద్యోగంలో స్థాన చలనం కోసం మీరు చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. తద్వారా కొంత లాభపడతారు. భూములకు, స్థిరాస్తులకు సంబంధించిన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి. కుటుంబ సభ్యులతో చేసే ప్రయాణాల వల్లకొంత మానసిక ఉల్లాసం కలుగుతుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో వ్యాపార సంస్థలలో ధూపం వేయడం మంచి జరుగుతుంది.

www.mulugu.com